# ఖరీఫ్ పంట కోత సమయంలో అంచనా ధరలు, 2015-16

శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల, తిరుపతి వారి ఆధ్వర్యంలో నడుస్తున్న అగ్రికల్చరల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ సెంటర్ (AMIC) వారు ఈ క్రింది ఖరీఫ్ పంటలకు అంచనా ధరలు విడుదల చేశారు.

**వేరుశనగ** : కర్నూలు మార్కెట్‌లో గత 12 సం॥ మోడల్ ధరలు, మార్కెట్ సర్వే మరియు శాస్త్రీయ విశ్లేషణ తర్వాత వచ్చిన ఫలితాలు ఆధారంగా వేరుశనగ కాయలు రాబోవు డిసెంబరు (2015) మరియు జనవరి (2016) నెలల్లో దాదాపు ప్రతి క్వింటాలకు రు.5,800 నుండి 6,000 వరకు వుండే అవకాశం ఉంది. రైతులు ప్రస్తుత ధరలకు అమ్ముకోవడం మంచిది.

**ప్రొద్దుతిరుగుడు :** ప్రొద్దుతిరుగుడు విషయంలో కర్నూలు మార్కెట్ గత18 సం॥ మోడల్ ధరలు, మార్కెట్ సర్వే మరియు శాస్త్రీయ విశ్లేషణ ఆధారంగా చేసుకోని ఖరీఫ్ కోత నాటికి అంచనా వేయడం జరిగింది. ఈ అంచనా ప్రకారం రాబోవు నెలలో రు. 3,600 నుండి 3,700/- వరకు వుండవచ్చు. పంటను ప్రస్తుత ధరలకు అమ్ముకోవటమే మంచిదని సూచించడమైనది.

**మొక్కజొన్న :** నిజామాబాద్ మార్కెట్‌లోని గత 15 సం॥ మోడల్ ధరలు, మార్కెట్ సర్వే మరియు శాస్త్రీయ విశ్లేషణ ద్వారా వచ్చిన ఫలితాలు ఆధారంగా ప్రస్తుతము వున్న పరిస్థితులను బట్టి మొక్కజొన్న కోత సమయంలో ధరలు ఇంచుమించుగా రు. 1,400/- వరకు వుండవచ్చు. ప్రస్తుతము వున్న ధరలకే అమ్ముకోవలసినదిగా సూచించడము జరిగింది.

**సోయాచిక్కుడు** : నిజామాబాద్ మార్కెట్ గత 12 సం॥ మోడల్ ధరలు మార్కెట్ సర్వే మరియు శాస్త్రీయ విశ్లేషణ ద్వారా వచ్చిన ఫలితాలు ఆధారంగా సోయా చిక్కుడు పంట ప్రస్తుత మార్కెట్ పరిస్థితులను బట్టి ధరలు నవంబర్ మరియు డిసెంబర్ 2015లో రు. 4,000/- దాటే అవకాశం ఉంది. కాబట్టి సోయా చిక్కుడు నిల్ల వుంచుకొని అమ్ముకోవడం మంచిది.

**పెసలు** : తాండూరు మార్కెట్‌లో గత 12 సం॥ పెసలు ధరళి, మార్కెట్ సర్వే, శాస్త్రీయ విశ్లేషణ మరియు ప్రస్తుత పరిస్థితులను బట్టి ధరలు రు. 8,000/- కంటే ఎక్కువ పెరిగే అవకాశం ఉంది. కాబట్టి ఒక్క నెల లేదా రెండు నెలలో నిల్వ ఉంచుకొని అమ్ముకోవలసినదిగా కోరడమైనది.